# రక్షణలో ఎదుగుట

## Growing up in Salvation

## ఉపోద్ఘాతము

*ప్రభువు దయాళుడని మీరు రుచిచూచియున్నయెడల ... క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి. 1 పేతురు 2:1-3.*

గ్రీకు మాట అర్థములు: క్రొత్తగా జన్మించిన-artigennetos-ఇప్పుడే పుట్టిన, మార్పుచెందిన యువకులు

నిర్మలమైన - adolos- మోసము లేని, కల్తీలేని

వాక్యము - logikos- న్యాయమైన, జ్ఞానముగల

దయాళుడు- chrestos- ఉపయోగకరమైన (ప్రవర్తన, నైతికతలో), శ్రేష్టమైన, తేలికైన, దయగల.

గత పాఠమునందు క్రైస్తవులకు పేతురు ఆపాదించిన దివ్యమైన గుర్తింపు పదాలను మన మర్థము చేసికొనియున్నాము (అపో. కార్య 11:26; 1 పేతురు 2:9, 10). 1 పేతురు 2:3లో "రక్షణ విషయములో ఎదుగునిమిత్తము" అనునది, "స్థిరమనస్సు" లోనికి ఎదుగుటకు సమానముగా సూచింపబడినది (2 పేతురు 3:17). ఉదాహ రణకు, యేసు," సమాధానపరచు వారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు" మత్తయి 5:9 అని చెప్పియున్నాడు. క్రైస్తవులు సమాధాన పరచుటను అభ్యసిస్తారు, ఎందుకంటే, అది దేవుని కుమారులయొక్క గుర్తింపులలో భాగమై యున్నది. తత్ఫలితముగా, సమాధానపరచువారు దేవుని కుమారులనబడుదురు. యేసు ద్వారా బోధింపబడిన ధన్యతలు ఈ విధముగా బైబిల్ పుటలలోనుండి మన హృదయములు, మనస్సుల లోనికి వస్తాయి. పేతురు, గ్రహీతల శీలమును గూర్చి "అక్షయ బీజమునుండి "పుట్టింపబడిన స్థితికి" మరియు " నిర్మలమైన వాక్యమను పాలను అపేక్షించుడి" అని వారిని హెచ్చరించుటకు మధ్య అతని వ్యతిరేక సంబంధమును మాత్రమే వ్రాసియున్నాడు. "సమస్తమైన కపటమును, వేషధారనను, అసూయను, సమస్తదూషణ మాటలను మానని" 1 పేతురు 2:2 క్రైస్తవులు సమాధాన కర్తలు కాలేరు. ఫలితముగా, "ప్రభువు దయాళుడని రుచిచూచియున్నయెడల" దేవుని కుమారు లుగా మన గుర్తింపు లోనికి మనమెదుగవలసియున్నది. (యాకోబు 1:17; రోమా 12:2 చూడండి)

యేసు బోధించి, జీవించిన జీవిత లక్షణములను మనము ధరించుట ద్వారా "ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించగలము (1 పేతురు 2:11). దేవుని కొరకు కుమారుడు కుమార్తెగా అభివృద్ధి చెందుటను గూర్చి, దయచేసి కొలొస్స. 3:8-19 చదవండి. కొరింథీ క్రైస్తవులు "ఆదామునందు, క్రీస్తునందు" ఉండుటవలన పౌలు వారికి వ్రాసిన తన పత్రికలో వారిని లింగ బేధముతో గుర్తించియున్నాడు (2 కొరింథీ. 6:16-18). మన ప్రత్యేక గుర్తింపు సంపూర్ణ హక్కులతో దేవుని కుమారులకు ఎంత మాత్రము తక్కువైనది కాదు (గలతీ. 4:4-7). విశ్వాసము ద్వారా నీతి మంతులుగా తీర్చబడుట వలన మనము సిలువయొక్క కృపను ఎడతెగక పొందుతున్నాము; తత్ఫలితముగా, మన రక్షణలో ఎదుగుటకు మనము స్వతంత్రులమైయున్నాము (1 పేతురు 2:16) "ప్రభువు యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు" 2 పేతురు 3:9 అని పేతురు దూషకులను, అవిశ్వాసులను హెచ్చరించుచున్నాడు.

ఒకసారి సంపూర్ణ ఆలోచనలో, పేతురు గ్రహీతల జ్ఞాపకమునకు తేవాలని కోరుకొన్నది వారి గుర్తింపు; "ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" 1 పేతురు 2:9. ఇది వారి స్థిరమైన మనస్సు అయినప్పటికీ, ఆయన "గనుక మీరు నీతి విరోధుల తప్పుబోధల వలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొని యుండుడి" 2 పేతురు 3:17 అని హెచ్చరించాడు. అబద్ధబోధకులు వచ్చారని వారిప్పుడు మనమధ్యఉన్నారని నేడు క్రైస్తవులు అంగీకరించవలసియున్నది. "బోధకుని చుట్టూ తిరుగుట" ద్వారా లక్షలాదిమంది మతతీవ్రత కలిగిన ప్రజలు వారి సిగ్గుమాలిన మార్గము లను అనుసరిస్తున్నారు. వారు సత్యమార్గమును అగౌరవపరుస్తున్నారు. వారి దురాశలలో, ఈ బోధకులు సంఘసభ్యులను వెలివేస్తున్నారు. కొరింథులో అది జరిగినది (2 కొరింథీ. 11:18-21). "వారి నాశనము కునికి నిద్రపోదు." ఈ విషయములన్నియు దేవునికి తెలియును (2 పేతురు 2:3). ఈ దుష్టప్రజలను ఆయన శిక్షిస్తాడు. దయచేసి రెండవ పేతురు రెండవ అధ్యాయము చదువుము.

దుష్టప్రజలను ఆపుటకు పేతురు వ్రాయలేదు. "కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృపవిషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి" 1 పేతురు 1:13 అని అతడు వ్రాసియున్నాడు. ఈ వరుస పాఠముల యొక్క గురి యిదే. ఈ పాఠమునందు, వివిధ సాధారణ జీవిత దాడులలో దేవుని ప్రజలుగా మన గుర్తింపులోనికి ఎదుగుట మరియు దానిని కొనసాగించుటకు క్రైస్తవుల కొరకు దేవుని వాంఛ ఏమైఉన్నదో మనము చూస్తాము. దయచేసి "పేతురు మొదటి పత్రిక యొక్క విషయము" అను శీర్షికగల రెండవపాఠమును పునర్వీక్షించగలరు. ఇక్కడే ఈ ధ్యానము కొరకు వ్యాఖ్యానపని జరిగినది.

## పాఠము

పేతురు పత్రికయొక్క గ్రహీతలవలె మనము అదే స్థితియందుఉన్నామని మనమా లోచించుదాము. మనము ఆయన చేసిన అవే బోధలను అంగీకరించినయెడల మన **ఉన్నత స్థితినుండి** మనము పడిపోకపోవచ్చును. మన నిత్య నూతనజన్మను గూర్చి, మన నూతన గుర్తింపును గూర్చి క్రైస్తవులమైన మనము దేవుని వాక్యము నందు విశ్వాసము కలిగియున్నాము. ప్రతిదినము మనమెదుర్కొను ప్రజలకు మన ప్రవర్తన మన విశ్వాసమును చూపించాలని యేసు మరియు పరిశుద్ధాత్ముడు అను కొన్నట్లు మనం గమనించవలెను (యాకోబు 2:17, 18). మన ప్రవర్తన "సహించు అలవాటు" అవుతుంది, మన హృదయములు, మనస్సులలో స్వాభావికమైన వాటిద్వారా మన అలవాట్లు నిర్ణయింపబడవలెను (మత్తయి 7:24). బహుశా దేవునికి సంబంధించి మన గుర్తింపును గూర్చి, మన మనస్సాక్షియొక్క స్థితి మన విశ్వాసముపై చెప్పుకొనదగిన ప్రభావం కలిగి ఉంటుంది (2 పేతురు 3:14; 1 యోహాను 3:18, 21; 4:17; 5:14). దోషారోపణగల మనస్సాక్షిగలవారు దైవత్వమును తప్పించుకొనుటకు చూస్తారు (యోహాను 3:19-21).

దేవుని ప్రజలు ఎదుగుటకు స్వేచ్ఛనిచ్చు జీవనియమము: "-నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులైయుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి" 1 పేతురు 1:14-16. క్రైస్తవులు, "స్వాతం త్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పుపొందబోవు వారికి తగినట్టుగా మాటలాడుడి; అలాగుననే ప్రవర్తించుడి" యాకోబు 2:12. మన ఆలోచనకు మరియు "విశ్వాపరీక్ష"కు పేతురు ఏర్పాటుచేసిన వివిధ జీవిత ఎదురుదాడులను చిత్రించుటకు క్రింది చిత్రము ఉపయోగపడుతుంది. "క్రైస్తవులెవరు, ఎవరివారు"(1 పేతురు 2:9) అను దేవుని దృక్పథమును పేతురు ఇచ్చిన తరువాత వీటిలో ప్రతిఒక్కదానిని అతడు ఏర్పాటు చేసినాడు.




మన వ్యాఖ్యాన పనిలో సూచించబడినట్లుగా ఈ సంయుక్త లేఖన సమూహాము నందలి ముఖ్యమైన మాట "లోబడియుండుడి." యాకోబు ప్రకటించిన ఆత్మీయ వాస్తవము: " దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును అని లేఖనము చెప్పుచున్నది. కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరిం చుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" యాకోబు 4:6, 7. "మీ విరోధి యైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగు చున్నాడు" 1 పేతురు 5:8 అని పేతురు వారికి జ్ఞాపకము చేసియున్నాడు. దేవునికి "విధేయులగుట" మరియు సాతానును ఎదిరించు మానసిక పోరాటముమధ్య క్రైస్తవులు వారి జీవితాలను జీవిస్తారు. మనము ప్రతిదినము ఏమి ఎదుర్కొంటున్నామో మరియు ఏది మంచి ఏది చెడు అనుదానిని గూర్చి మన జ్ఞాపకములో ఉన్న జాబితాకు మధ్య యుద్ధ రేఖ నిర్మించబడినది. దేవుని చిత్తమునకు మన చిత్తమును లోబరచుటకు మనము ఇబ్బంది పడుతుండగా అది తీవ్రమవుతుంది. మన మనస్సులు, హృదయములలో చేయు నిర్ణయములు మరియు వాటిని గూర్చి ఏమి చేయవలెనో నిర్ణయించుకొన్న దానికి మధ్య మన చిత్తము పనిజేస్తుంది.( 1 కొరింథీ. 7:37).

"మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" ఎఫెసీ. 6:11 అని పౌలు చెప్పినాడు. మన పోరాటము ఇతర ప్రజలకు వ్యతిరేకముగా కాదు(ఎఫెసీ. 5:12). సరైన సర్వాంగ కవచమును గూర్చి జాగ్రత్తపడుటకు తగినంత సువార్త తన పత్రికల గ్రహీతలకు బోధింపబడినదని పేతురు అనుకొనియున్నాడు (ఎఫెసీ. 6:13-18). క్రైస్తవుల గుర్తింపును గూర్చిన సత్యము, సాతాను గురులకు భయంకరమైన బెదిరింపు. కాబట్టి, అతని పత్రికల ధ్యానమునుండి మనము పొందిన సమాచారము, క్రైస్తవులను మ్రింగుటకు సాతాను ఉపయోగించిన ప్రజలను ఎఱిగియుండుటకు సహాయపడుతుంది. లోక రాజ్యమునందలి "ఆదామునందు"న్న పరిపక్వత చెందిన ప్రజలందరిని సాతాను ఇంతకు ముందే మ్రింగివేసి యున్నాడు. ఇలాంటి కొంతమందిని పేతురు మనకొరకు తన రెండవ పత్రిక రెండు, మూడు అధ్యాయములలో గుర్తించియున్నాడు. మనలో కొన్ని వ్యక్తిగత పోరాటములు ఎక్కడ సంభవిస్తాయో కూడా అతడు గుర్తించియున్నాడు.

పైన చెప్పిన పఠనమునందలి లేఖన భాగములు మన ధ్యానమునకు పేతురు అందించు తోడ్పాటుగా మనకు పనిచేయవచ్చును. దాడులను గుర్తించు సమాచారమునందు మనము దేవునికి లోబడుటకు అదే సమయములో సాతానును ఎదిరించుటకు అవకాశము కలిగిఉన్నాము. ఆదాము, హవ్వలు సాతాను అబద్ధములను సరిగా ఎదిరించలేకపోయారు. దేవుడు వారితో చేసిన నిబంధనకు విధేయులగుటలో వారు తప్పిపోయారు; కాబట్టి, మనమందరము ఆదామునుండి వచ్చియుండుటను బట్టి, భూమిమీద మన మిగిలిన దినములన్నిట పోరాటములలో ఉన్నాము (అపో. కార్య. 17:26; 1 పేతురు 1:6). ఏది మంచి, ఏది చెడు అను తెలివిని మనము కలిగియున్నాము; కాబట్టి, "కీడునుండి తొలగి మేలు చేయుటకు" 1 పేతురు 3:11 బాధ్యత కలిగియున్నాము. మంచి, చెడులను గూర్చి క్రైస్తవులు చేయు నిర్ణయముల దగ్గర మనము దేవునికి లోబడి సాతానును ఎదిరిస్తాము. 1 పేతురు 2:13-3:9 నందు పేతురు మనకొరకు కొన్ని దృశ్యములను సమర్పించి యున్నాడు.

గ్రంథము: 1 పేతురు 2:13-17. లౌకికి ప్రభుత్వములయందు మన దృక్పథముపై ఆధారపడి, దాడినందలి పోరాటములో క్రైస్తవులు బహుశా గెలువవచ్చును లేక ఓడి పోవచ్చును. "నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు మెప్పు కలుగుటకును" దేవునిద్వారా నియమింపబడిన వారనునది సత్యము. ప్రభుత్వ ములు తరచుగా భక్తిలేని స్త్రీ, పురుషులద్వారా నడిపింపబడతాయి (1 కొరింథీ. 6:1). అయినా, " ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడియున్నవి" రోమా 13:1. 13:1-9 లో మిగిలిన పౌలు ప్రసంగమును దయచేసి చదువుము. తొమ్మిదవ వచనము క్రైస్తవుల శ్రద్ధను పొందవలెను. మనము "ఆగ్రహభయమును బట్టి మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడి యుండుట అవశ్యకము." ఎవరైతే వారి పట్టణము, నగరము, జిల్లా మరియు దేశములలో ప్రభుత్వ అధికారమునకు ఎదురు తిరుగుతారో, వారు దేవుడు స్థాపించిన దానికి ఎదురు తిరిగినట్లే. "ఎదిరించువారు తమమీదికి తామే శిక్షతెచ్చుకొందురు."

రోమా ప్రభుత్వము క్రైస్తవులను హింసించుచున్న సమయములో పౌలు, పేతురు వారికి పత్రికలు వ్రాసియున్నారు. రోమా ప్రభుత్వమునందున్న ప్రజలింకా దేవుని సేవకులైయున్నారు. క్రైస్తవులు, ఇతర పౌరులు చెల్లించిన సుంకముల నుండి సేవకులకు జీతాలు ఇవ్వబడుతూ ఉన్నాయి (రోమా 13:6). యేసు తన శ్రోతలతో "-అలాగైతే కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను" లూకా 20:25. కొన్ని దినముల తరువాత, సైనికులకు ఇచ్చుటకు సేకరించబడిన సుంకమును కైసరు ప్రభుత్వము యేసుక్రీస్తును మేకులతో మ్రానుకు కొట్టుటకు ఉపయో గించినది. అన్యాయ ప్రభుత్వమునకు పన్నులు చెల్లింపవలెనను తన ఆజ్ఞను యేసు కొట్టివేసెనా? లేదు. ఆయన పరలోకమునకు తిరిగివెళ్ళిన తరువాత, పరిశుద్ధాత్మ ద్వారా అతడు వ్రాసిన దానిని ఇతరులకు అందించుటకు యేసు ద్వారా పౌలు ఎన్నుకొనబడినాడు.

అపో. కార్య. 3-7 అధ్యాయములలో, పాలనాయంత్రాంగపు ఆజ్ఞలను అడ్డు కొనుటకు పేతురు మరియు ఇతర అపోస్తలుల ద్వారా క్రైస్తవులు నడిపింపబడిన వివరములు మనము కలిగియున్నాము. వారి ఆజ్ఞ, "మీరు యేసు నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడ కూడదు" అపో. కార్య.4:18. "అందుకు పేతురును, యోహానును వారిని చూచి-దేవుని మాట వినుటకంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి" అపో. కార్య 4:19 అన్నారు. ఇది ఇతర అన్ని పరి స్థితులలో ప్రభుత్వములకు లోబడియుండుడను ఆజ్ఞను కాదన్నట్టు కాదు. "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" మత్తయి 28:19 అను యేసు ఆజ్ఞను కొందరు ధైర్యముగల సువార్తికులు అంగీకరించియున్నారు. మన ప్రభువు ఆజ్ఞ యొక్క శ్రేష్టతను పేతురు అర్థము చేసికొనియున్నాడు. దానికి ఎల్లలు లేవు (1 పేతురు 3:15).

ప్రభుత్వములకు లోబడియుండుటలో న్యాయమెక్కడుంది అని మనమడగ వచ్చును. జవాబు: ప్రభుత్వములు తరచూ భక్తిహీనమైనవైనందున, "న్యాయము వెదకుట" మన గురిగా క్రైస్తవులు ప్రభుత్వములను సమీపింపరాదు. దేవుని కుమారులుగా మన గురి దేవుని సేవకులుగా ఉండుట (1 పేతురు 2:16). మనము న్యాయము పొందవచ్చును పొందకపోవచ్చును, పేతురు మనస్సులో కలిగియున్నది అది కాదు. ఈ సంగతి, వ్యక్తిగతముగా "మనలను" లోబరచుకొనుటను గూర్చిన క్రైస్తవుల వైఖరి. వైఖరులు సామాన్యీకరింపబడు విధమును కలిగియున్నవి; అనగా, మనలను

మనం లౌకిక ప్రభుత్వములకు లోబరచుకొనుట నేర్చుకొన్నట్లయితే, దేవుని పిల్లలముగా మనలను మనము ఆయనకు లోబరచుకొనుటకు మనకు అది సహాయ పడుతుంది. లూకా 18:1-8లోని యేసు ఉపమానమును దయచేసి చదవండి. "అయి నను మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కను గొనునా?" సంగతి ఎప్పుడూ మన విశ్వాస విషయమును గూర్చినదైయున్నది.

ఈ లేఖన భాగమునందు, లౌకిక ప్రభుత్వములకు లోబడియుండుడని క్రైస్తవు లను వేడు కొనుట కంటె ఎక్కువ ఇమిడిఉన్నదని పేతురు ఉద్దేశము. గ్రీకు నుండి తెలుగులోనికి తర్జుమా చేయబడిన మొదటి వాక్యము, " మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి" 1 పేతురు2:13. "లోబడి యుండుడి" అనేది hupotosso అను గ్రీకు మాటనుండి వచ్చినది. దీని అర్థము, ఏర్పాటు చేయబడిన దానికి క్రైస్తవులమైన "మనము" వ్యక్తి గతముగా లోబడియుండ వలెను. కట్టడలు, సమాజమునకు, దేశమునకు, జనపదాలకు యింకా అనేకం-చివరకు ప్రకృతికి కూడా సూచికయైయున్నవి. అధికారము లేక కట్టడలు Ktisis అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. అనగా ఏర్పాటు చేయబడిన దాని ప్రారంభరూపము. మనము దృశ్యములోనికి రాకముందు ఏమి ఏర్పాటు చేయబడినదో దానికి మనలను మనము లోబరచుకొంటాము.

క్రొత్త నిబంధనలో పేతురు మనకు జీవనియమమును బహుమానముగా ఇచ్చాడు. "మన లను" లోబరచుకొను వైఖరి యిదే. "మనలను మనము లోబరచు కొనుట" అనునది మన వ్యక్తి త్వమునందలి ఉద్రేకవైఖరి. అన్ని ఆరోగ్యకరమైన వైఖరులవలే దీనిని కూడా యేసు మత్తయి 5:3-10 నందు బోధించియున్నాడు, కాబట్టి అవి మన అలవాటు అయ్యేవరకు వాటిని మనము నేర్చుకొని అభ్యసించవలసిన అవసరం ఉన్నది. దీనినే అపోస్తలుడైన యోహాను "నీతిని జరిగించుట" 1 యోహాను 3:7 అన్నాడు. మనము మన ప్రవర్తనయందు మన వైఖరిని చూపించు ప్రదేశము "మన పట్టణ ప్రభుత్వముల"ని పేతురు ఉపయోగించినాడు. దేశచట్టము కేవలము ఒక చట్టమవుట వలన క్రైస్తవులు విధేయత చూపరు. ప్రభుత్వములను దేవుడు నియమించినాడు. కాబట్టి వాటికి మనలను మనము లోబరచుకొంటాము. ప్రభుత్వములు ప్రజల మేలుకొరకు పనిచేయుటకు దేవుని చిత్తము వలన ఉన్నవి. విధేయులు కాని ప్రజలను చట్టము క్రమశిక్షణలో ఉంచుతుంది. ఏర్పాటు చేయబడిన దానికి "తన్ను తాను లోబరచుకొను" వైఖరిని యింకా అభివృద్ధి పరచుకొనని క్రైస్తవులను అధికారులు క్రమపరచుట దేవుని చిత్తము. బహుశా, మనము "పూర్వపు అజ్ఞానదశలో మన(మీ) కుండిన ఆశలను అనుసరించి ప్రవర్తింపము" 1 పేతురు 1:14-16. అజ్ఞానదశ agnosia అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. రెండు లేఖనములలో దాని అర్థము, "జ్ఞానము లేకుండుట."

క్రైస్తవులముగా మనము, "మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞాన మూల ముగా ఆయన దైవశక్తి, జీవమును," గూర్చి వెలిగింపబడినవారమై, మనము దేవుని కుమారులము అగుటవలన, కట్టడలకు మరియు అధికారములో ఉన్నప్రజలకు మనలను మనము లోబరచు కొంటాము (2 పేతురు 1:3). "మీరిట్లు యుక్త ప్రవర్తన గలవారై, అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము" 1 పేతురు 2:15. అజ్ఞానులతో మనము వాధించము, పోట్లాడము; విధేయులవుట ద్వారా మనము దేవుని పిల్లలకొరకు దేవుని చిత్తమును వారికి చూపిస్తాము. మనము దేవుని సేవకులమగుటకు అజ్ఞానమునుండి స్వతంత్రులమై దేవుని కుమారు లమైయున్నాము (1 కొరింథీ 7:21, 22). అయినప్పటికి, "తనను తాను లోబరచుకొనుట" అభివృద్ధి చెందుక్రమము. "ఆత్మ విషయమైన దీనత్వపు" వైఖరిని మనమంగీకరిస్తాము మరియు మన వ్యక్తిత్వములో రూపుదిద్దుకొనిన ఉద్రేకవైఖరిగా అది మారువరకు మనలను మనము లోబరచు కొనుట అభ్యసిస్తాము. దేవుని ప్రజలు "అందరిని సన్మానిస్తారు, సహోదరులను ప్రేమిస్తారు, దేవునికి భయపడతారు మరియు రాజును సన్మానిస్తారు" 1 పేతురు 2:17.

లోకమందున్నటువంటి ప్రజలు, పాపమరణములనుండి స్వతంత్రులుకానంత వరకు తమ చిత్తమును దేవుని చిత్తమునకు లోబరచుట నేర్చుకొనరు. అతని, ఆమె "ఆత్మలు" ఇంతకు ముందే వారి పాపమునకు లోబడిఉన్నారు (2 పేతురు 2:19). వారు తిరిగి జన్మించుట ద్వారా స్వతంత్రులు కాగలరు (యోహాను 1:12, 13). ఈ పాఠము ఎనిమిదవ పాఠముగా కొనసాగుతుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఒక వ్యక్తి యొక్క వాడుక ప్రవర్తనలో నిర్ణయము తీసికొను కారకమేది?
2. జీవనియమము క్రైస్తవులు అభివృద్ధి చెందుటకు స్వేచ్ఛనెలా ఇస్తుంది? ఈ ప్రశ్న క్లిష్టమైనదైతే, దీనికి జవాబివ్వండి. వ్యవసాయదారులకు ప్రకృతి చట్టము ఎలా పని జేస్తుంది? ఈ రెండు నియమములు దేవుని చేత స్థాపింపబడినవి. జీవించు ప్రాణి యొక్క అభివృద్ధికి యివి రెండు అన్వయించబడతాయి. మన భౌతిక శరీరమునకు అన్వయింపబడు ఒకదాని పేరు చెప్పుము. రెండవనియమము దేనిని వివరిస్తుంది?
3. లోక రాజ్యమందున్న ప్రజలతో క్రైస్తవులు ఏ విధముగా "అన్యుడు లేక పరాయి వాడు" అను సంబంధమును కొనసాగిస్తారు?
4. "దేవునికి లోబడియుండుట" ప్రభుత్వములకు, పై ఉద్యోగికి, భార్య/భర్తకి మనలను మనము లోబరచుకొనుటతో ఎలా పర్యాయమవుతుంది? చెడిపోయిన అధికారులు క్రైస్తవులకు సేవచేయుటద్వారా ప్రభుత్వమెలా పరిపాలింపబడుతుంది?

5. లోబడు వైఖరిని క్రైస్తవుడు ఎలా నేర్చుకొంటాడు? అధికారులకు లోబరచుకొనుట నుండి ఏ విషయములలో క్రైస్తవుడు మానుకొంటాడు? లోబరచుకొను ఉద్రేక వైఖరిని అభివృద్ధి పరచుకొనుట పాపులకు ఎందుకు కష్టము?

6. లోబడు వైఖరిని అభివృద్ధిపరచుకొనుట కొరకు, పేతురు అభ్యాసములతో "న్యాయము కొరకు వెదకు" వైఖరి ఎందుకు పొసగనిదైయున్నది?